ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 236 | పేజీలు: 4 | వెల: రూ.3/- | సోమవారం 2 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపి కబురు

**సంక్రాంతి తర్వాత అన్నదాతల ఖాతాల్లోకి సొమ్ము**
**రైతు భరోసా సొమ్ముపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ**

హైదరాబాద్, డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం): రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపికబురు అందించింది.సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్‌లో జరిగే శాసనసభ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి విధివిధానాలు ఖరారు చేసి సంక్రాంతి తర్వాత రైతు భరోసా చెల్లిస్తామన్నారు. ఈ విషయంలో మారీచుల మాటలను విశ్వసించరాదని రైతాంగానికి సూచించారు. ప్రజా ప్రభుత్వం -ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పాలమూరు జిల్లాలో జరిగిన రైతు పండుగ విజయవంతమైన నేపథ్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు పండుగలో ప్రత్యక్షంగా పాల్గొన్న రైతాంగం, రాష్ట్ర వ్యాప్తంగా 568 రైతు వేదికల ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్షలాది రైతులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా చెల్లించేది గ్యారెంటీ. ఈ విషయంలో ఎవరినీ నమ్మకండి. రైతు భరోసా విధి విధానాలను ఖరారు చేయడానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంత్రులు తుమ్మల పొంగులేటి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాం. ఈ నెలలో జరిగే శాసనసభ సమావేశాల్లో విధి విధానాలపై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా చెల్లిస్తామని హామీ ఇస్తున్నాం. రైతు భరోసా పథకం కొనసాగుతుంది. ప్రభుత్వ పరంగా వాస్తవాల ప్రాతిపదికన కొన్ని అంశాలు చర్చించుకుని ముందుకు వెళ్లడం ద్వారా రైతాంగానికి, మహిళలకు, విద్యార్థినీ విద్యార్థులకు ఒక మంచి పాలన అందించడం సాధ్యమవుతుంది. రాష్ట్రం ఏర్పడే నాటికి 16 వేల కోట్ల

..మిగతా 2లో

## భారత జనాభా వృద్ధిరేటుపై ఆర్ఎస్ఎస్ చీఫ్ ఆందోళన



హైదరాబాద్, డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం): భారత దేశ జనాభా వృద్ధి రేటు తగ్గుతుండడంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ ఆందోళన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఆదివారం జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంతానోత్పత్తి రేటు 2.1 శాతానికి మించి ఉండాలని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోందన్నారు. జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశమని.. సమాజంలో సంతానోత్పత్తి రేటు 2.1 శాతం కంటే తక్కువగా ఉంటే.. ఆ సమాజం ఎలాంటి సంక్షోభం అవసరం లేకుండానే భూమిపై మనుగడ అంతరించిపోయే అంచునకు చేరుకుంటుందని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోందన్నారు. జనాభా తగ్గడం వల్ల అనేక భాషలు, సమాజాలు ఇప్పటికే ఉనికి కోల్పోయాయన్నారు. 1998, 2002లో భారత జనాభా విధానం రూపొందిందని, 2.1 శాతానికి కంటే సంతోనోత్పత్తి పడిపోకుండా చూడాల్సిన అవసరాన్ని గుర్తించిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. సమాజం మనుగడకు ఇద్దరు, ముగ్గురి అవసరం ఉందన్న ఆయన.. ఆధునిక జనాభా శాస్త్రం చెబుతున్నది కూడా ఇదే చెబుతుందన్నారు. ఈ సంఖ్య చాలా కీలకమని లేకపోతే తీవ్ర పరిణామాలుంటాయన్నారు. జనాభా వృద్ధి రేటు తగ్గుముఖం పట్టడం సమాజానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. ఇదిలా ఉండగా.. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతూ వస్తున్నది. 1950 సంవత్సరంలో ఫెర్టిలిటీ రేటు 6.2శాతం కంటే ఎక్కువ ఉండగా.. ప్రస్తుతం అది 2.1శాతానికి తగ్గింది. ఇలా కొనసాగితే 2050 నాటికి సంతానోత్పత్తి రేటు 1.3కి పడిపోయే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## డిసెంబర్ 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు

హైదరాబాద్, డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం): ఈ నెల 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉన్నది. అయితే ఈ సమావేశాల్లో.. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ భావిస్తోంది. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అటకెక్కించడంపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగట్టాలని నిర్ణయించింది. రైతు భరోసా విధివిధానాలపై అసెంబ్లీలో చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఒక ప్రకటన చేశారు. కులగణన వివరాలపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలన తనకు సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామని ప్రకటించారు.

## బుల్లితెర నటి ఆత్మహత్య



హైదరాబాద్, డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం): సినీ ఇండస్ట్రీలో విషాదం చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో కన్నడ బుల్లితెర నటి ఆత్మహత్య చేసుకుంది. పలు కన్నడ సీరియల్స్‌లో నటించిన ఆమె సూసైడ్‌కు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు పోస్టుమార్టం కోసం శోభిత మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కన్నడ సీరియల్స్‌లో నటిస్తోన్న శోభిత తన భర్తతో కలిసి గచ్చిబౌలిలోని శ్రీరాంనగర్

..మిగతా 2లో

# ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్

**ఏడుగురు మావోయిస్టులు మృతి**
**గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య భీకర పోరు**
**మృతుల్లో మావోయిస్టు కీలక నేత భద్రు**



ఏటూరునాగారం డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం): ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం చెల్పాక గ్రామ సమీపంలో భారీ ఎన్కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు.మృతి చెందిన వారిని ఇల్లందు- నర్సంపేట ఏరియా కమిటీ దళంగా పోలీసులు గుర్తించారు. కాగా ఎన్కౌంటర్లో మృతి చెందిన వారిలో ఇల్లందు - నర్సంపేట ఏరియా పార్టీ కార్యదర్శి తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ కుర్సం మంగు అలియాస్ భద్రు(35) అలియాస్ పాపన్న, ఏటూరునాగారం మహదేవ్ పూర్ ఏరియా కమాండర్ ఈగోలపు మల్లయ్య అలియాస్ మధు(43)తో పాటు దళ నాయకులు ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), దళ సభ్యురాలు ముస్సాకి జమున(23), జైసింగ్ (24), కిషోర్ (22), కామేష్(23) ఉన్నారు. ఆదివారం తెల్లవారు జామున పోలీస్ కూంబింగ్ దళాలకు చెల్పాక వద్ద

..మిగతా 2లో




## రేవంత్ భాష మార్చుకుంటే చర్చకు మేం సిద్ధం
**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్‌రెడ్డి భాష మార్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై చర్చకు తాను సిద్ధమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది

..మిగతా 2లో

# రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మరో తీపి కబురు



**మొదటి పేజీ తరువాయి...**

మిగులు బడ్జెట్ తో 69 వేల కోట్ల అప్పులు ఉండేవి. సరిగ్గా పదేళ్లు పూర్తి చేసుకున్న తర్వాత తెలంగాణకు ఏడు లక్షల కోట్ల అప్పు ఉంది. ఆ అప్పుపై అసలు, మిత్తి కలిపి ప్రతి నెలా 6,500 కోట్ల రూపాయలు చెల్లించే పరిస్థితి ఉంది. తెలంగాణ ప్రభుత్వంపై ఇంత అప్పు ఉందన్న సంగతి ఆ పదేండ్లలో ఏ సందర్భంలో కూడా ఆర్థిక నిపుణులుగానీ, రాజకీయ విశ్లేషకులు గానీ ఆర్థిక మంత్రిగానీ ప్రజలకు వాస్తవాలు వెల్లడించలేదు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి తర్వాత వాస్తవ పరిస్థితులు ప్రజలకు వివరించాలన్న ఉద్దేశంతో ఆస్తులు, అప్పులు, విద్యుత్, సాగునీటి రంగాలపై శ్వేతపత్రం విడుదల చేశాం. ఆ లెక్కల ప్రకారం 7 లక్షల కోట్ల అప్పులు తేలాయి. దీన్ని బట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా క్షీణించిందో ప్రజలు అర్థం చేసుకోవాలి. గత ప్రభుత్వం చెల్లించాల్సిన రైతు బంధు చెల్లించకుండా బకాయి పెడితే, అధికారం చేపట్టిన వెంటనే 7,625 కోట్ల రూపాయలు తమ ప్రభుత్వం చెల్లించింది. నాలుగు విడతల్లో కలిపి మొత్తంగా 25,35,964 మంది రైతు కుటుంబాలకు 20,616.89 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ చేశాం. ఒకటవ విడత %-% 18-07-2024 నాటికి లక్ష రూపాయల లోపు ఉన్న 11,34,412 మంది రైతులకు 6034.96 కోట్ల రూపాయలతో రుణమాఫీ చేశాం. రెండవ విడత - 30-07-24 నాటికి లక్షన్నర వరకు 6,40,823 మంది రైతులకు 6,190.01 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ జరిగింది. మూడవ విడత %-% 15-08-2024 నాడు రెండు లక్షల వరకు 4,46,832 మంది రైతులకు 5,644.25 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ అయింది. నాలుగవ విడత సాంకేతిక లోపాలు, రేషన్ కార్డు లేదా బ్యాంకుల్లో లోపాల వంటి కారణాలతో నిలిచిపోయిన 3,13,897 మంది రైతు కుటుంబాలకు 2747.67 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో వేయడం జరిగింది. దేశ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఈనాటి వరకు ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ ఏ ప్రభుత్వం కూడా చేయలేదు. ఈ దేశంలోనే ఇదొక రికార్డు. 2018 ఎన్నికల తర్వాత గత ప్రభుత్వం రుణ మాఫీ 4 ఏండ్ల పాటు సాగదీస్తూ విడత వారిగా చెల్లించడంతో వడ్డీలకే పోయిందని, 2018-23 మధ్య ఐదేండ్ల కాలంలో 3,031 కోట్ల మాత్రమే అసలు రుణ మాఫీ చేసింది. గత ప్రభుత్వం 2023 వానాకాలం చెల్లించకుండా వదిలేసిన రైతు బంధు బకాయిలు 7,625 కోట్ల రూపాయల కూడా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చెల్లించింది. గతంలోవరి వేస్తే ఉరి వేసుకోవలసిందే, ధాన్యం కొనుగోలు కేంద్రాలే ఉండవని చెప్పిన పరిస్థితుల నుంచి వరి వేసుకోండి. కొంటామని చెప్పి భరోసా ఇవ్వడంతో పాటు సన్నాలు వేసుకుంటే బోనస్ ఇస్తామని ప్రోత్సహించాం. వర్షాకాలంలో సన్నాలకు బోనస్ ఇచ్చాం. బోనస్ ఒక్కసారి ఇచ్చి వదిలేయడం కాదు. వచ్చే సీజన్‌లో కూడా బోనస్ ఇస్తాం. తెలంగాణలో వాడకం ఎక్కువగా ఉన్న, అలాగే దిగుబడి అధికంగా ఉండే తెలంగాణ సోనా, బీపీటీ, హెచ్‌ఎంటీ వేయాలి. తెలంగాణ ప్రజలు అత్యధికంగా ఈ బియ్యం ఎక్కువగా తింటారు. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వంటి ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో అన్నం పెట్టనున్నాం. ఆ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని రైతాంగం అధిక వినియోగం ఉన్న సన్న రకాలను వేయాలి. ఈ ప్రభుత్వం రైతుల కోసమే ఉన్నది. వ్యవసాయం దండగ కాదు. పండుగ అన్న భరోసా రైతుల్లో కల్పించాలని ముఖ్యమంత్రి అన్నారు.



శివాలయంలో నందీశ్వరుడికి పూజలు చేస్తున్న మహిళ భక్తులు

## ఆలయాలలో కార్తీక అమావాస్య పూజలు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్1(ప్రభాత ఉదయం)కార్తీకమాస అమవాస్య సందర్భంగా ఆదివారం గద్వాలలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. భీంనగర్ లోని శ్రీభీమలింగేశ్వర ఆలయం, నల్లకుంటలోని శివాలయం, సుంకులమ్మ మెట్టులోని శివాలయం, తదితర అన్ని శివాల యాల్లో పూజలు జరిగాయి. వేకువజామునే అర్చ కులు ఆలయాల్లోని మూలవిరాట్‌కు పలు అభిషేకాలు, అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయాల ప్రాంగణాల్లో కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక దీప కాంతులతో ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి.



అమావాస్య సందర్భంగా దీపాలు వెలిగిస్తున్న మహిళా భక్తులు

## ఎఫ్‌బీఐ చీఫ్‌గా కశ్యప్ పటేల్

### ఇండియన్ అమెరికన్‌కు ట్రంప్ కీలక బాధ్యతలు




వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ వచ్చే నెలలో ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఈనేపథ్యంలో తన ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తన పరిపాలన టీమ్‌లోకి ఒక్కొక్కరిని తీసుకుంటున్నారు. ఇప్పటికే పలువురు భారత సంతతికి చెందిన వ్యక్తులకు కీలక పదవులు కేటాయించారు. తాజాగా కశ్యప్ పటేల్‌కు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించారు. దేశంలోనే అత్యంత ముఖ్యమైన దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చీఫ్‌గా పటేల్‌ను నియమించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు.

'ఎఫ్‌బీఐ తదుపరి డైరెక్టర్‌గా కాష్ పటేల్ వ్యవహరిస్తునందుకు నేను గర్విస్తున్నా. కాష్ గొప్ప లాయర్, పరిశోధకుడు. దర్యాప్తులో దిట్ట. అమెరికాలో అవినీతి నిర్మూలనకు, న్యాయాన్ని గెలిపించేందుకు నిరంతరం శ్రమిస్తున్న అమెరికా ఫస్ట్ ఫైటర్. అమెరికా ప్రజల రక్షణలో ఆయన కృషి గొప్పది. ఆయన నియామకంతో ఎఫ్‌బీఐకి పునర్వైభవం తీసుకొస్తాం' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫాంలో వెల్లడించారు.

కశ్యప్ పూర్వీకులు గుజరాత్ నుంచి వలస వెళ్లారు. అతని తల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. కాష్ తండ్రి, ఉగాండలో నియంత ఈదీ ఆమిన్ బెదిరింపుల కారణంగా అమెరికాకు వలస వచ్చారు. 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్ సిటీలో కశ్యప్ జన్మించారు. యూనివర్శిటీ ఆఫ్ రిచ్‌మాండ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం యూనివర్శిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ఓ లా సంస్థలో పని చేయాలనుకున్నా కొలువు లభించలేదు. దీంతో మియామీ కోర్టుల్లో లాయర్‌గా వివిధ హోదాల్లో సేవలందించారు.



## కారును ఢీకొట్టిన ట్రక్కు..

### ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం):** ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. రాయ్‌పూర్ నుంచి అంబికాపూర్ వెళ్తున్న కారును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయ్యింది. ఈ ఘటనలో నలుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. సుర్గుజా జిల్లా అంబికాపూర్ %-% బిలాస్‌పూర్ జాతీయ రహదారి 130పై ఉదయపూర్ సమీపంలో ప్రమాదం చోటు చేసుకున్నది. ప్రమాతం తర్వాత ట్రక్కు డ్రైవర్ తప్పించుకునేందుకు కార్‌ని రివర్స్ చేయగా.. కారు మరింత దెబ్బతింది. మృతులను చంగురభతా రాయ్‌పూర్ వాసులుగా గుర్తించారు. జగదల్‌పూర్‌కు కారులో బయలుదేరగా.. ఉదయపూర్ అదానీ గెస్ట్ హౌస్ సమీపంలో ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని.. మృతదేహాలను కట్టర్ల సహాయంతో తొలగించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



### ప్రభుత్వ ఏర్పాటుపై

## బీజేపీదే తుది నిర్ణయం

### తేల్చేసిన ఏక్‌నాథ్ షిండే

**మహారాష్ట్ర, డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం):** మహారాష్ట్ర సీఎం పదవిపై రాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్ నాథ్ షిండే పెదవి విప్పారు. అధికార మహాయుతి కూటమిలోని మూడు మిత్ర పక్షాల మధ్య సమన్వయ లోపం లేదని కొట్టి పారేశారు. ప్రభుత్వంలో అధికార పంపిణీపై తన పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆదివారం తెలిపారు. ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ తర్వాత ఆరోగ్య కారణాల పేరుతో ఏక్ నాథ్ షిండే తన సొంతూరికి వెళ్లారు. ఆదివారం ఠాణేకు బయలుదేరడానికి ముందు మీడియాతో మాట్లాడుతూ ఏక్ నాథ్ షిండే తన ఆరోగ్యం బాగానే ఉందన్నారు.గత రెండున్నరేండ్లుగా సీఎం గానూ, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విశ్రాంతి లేకుండా పని చేయడం వల్ల ఇంటికెళ్లి విశ్రాంతి తీసుకున్నానని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో తన వైపు నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేవని బీజేపీ అగ్ర నాయకత్వానికి హామీ ఇచ్చానని ఏక్ నాథ్ షిండే తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో శివసేన నుంచి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో హోంమంత్రి ఎవరికి ఇస్తారన్న విషయమై తదుపరి భేటీలో ఖరారవుతుందన్నారు. మరోమారు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. తమకు మెజారిటీ కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటామని, ప్రతిపక్షానికి కాదన్నారు.

### రేవంత్ భాష మార్చుకుంటే

## చర్చకు మేం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి...**

పాలన వైఫల్యాలపై 6 అబద్ధాలు.. 66 మోసాలు.. పేరిట కిషన్‌రెడ్డి ఛార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాష మార్చుకుంటేనే రేవంత్‌రెడ్డితో చర్చకు వస్తాం.కేసీఆర్ లాగా అదే భాష కాకుండా.. నిర్మాణాత్మక అంశాలపై మేము చర్చకు సిద్ధం. కుల గణనను మేము వ్యతిరేకించడం లేదు. జాబ్ క్యాలెండర్ ప్రకారం.. గ్రూప్ 1, 2, 3, 4 నియామకాలు ఎప్పుడో పూర్తవ్వాలి. ఇప్పటి వరకు ఫస్ట్ ఫేస్ కూడా పూర్తికాలేదు. షెడ్యూల్ ప్రకారం ఇప్పటివరకు ఏదీ పూర్తవ్వలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు.. భూసేకరణ చేపట్టవద్దని కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేశారు. కాంగ్రెస్ కూడా భూసేకరణ చేపట్టే సమయంలో పద్ధతి ప్రకారం చేయాలి.. రైతులతో మాట్లాడి పరిష్కారం చేసుకోకుండా రైతులపై దాడులా..ప్రజాభీష్టం మేరకు ప్రభుత్వం నడుచుకోవాలి.ఫామ్ హౌజ్‌లో ఉన్న కేసీఆర్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకుంది. కేసీఆర్ పుట్టిందే కాంగ్రెస్‌లో..కాంగ్రెస్ హయాంలో మంత్రిగా పనిచేశారు. రేవంత్ దృష్టిలో ఆయన్ను ప్రశ్నించే వారు.. వార్తలు రాసేవారు కూడా మానవ మృగాలే. కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుకు ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకోవాలో కూడా రోడ్డు మ్యాప్ లేదు'అని మండిపడ్డారు.

## బుల్లితెర నటి ఆత్మహత్య

**మొదటి పేజీ తరువాయి...**

కాలనీలో నివాసం ఉంటోంది. అయితే శోభిత మృతిపై కారణాలను ఆమె కుటుంబసభ్యులు వెల్లడించలేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తన పెళ్లి తర్వాత సినిమాలకు, సీరియల్స్‌కు శోభిత. దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శోభిత మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బ్రహ్మగంతు సీరియల్‌తో గుర్తింపు. శాండల్‌వుడ్‌లో బ్రహ్మగంతు సీరియల్ ద్వారా శోభిత శివన్న పాపులారిటీ తెచ్చుకుంది. గతేడాది మే 22న పెళ్లి చేసుకున్న శోభిత ఆ తర్వాత బుల్లితెరకు దూరమైంది. అయితే తన పెళ్లి ఫోటోలను కూడా సోషల్ మీడియాలో షేర్ చేయలేదు. కర్ణాటకలోని సకలేష్‌పూర్‌కి చెందిన శోభిత మొదట్లో రాజ్ మ్యూజిక్ ఛానల్‌లో వీజేగా పనిచేసింది. ఆ తర్వాత మంచి ఆర్టిస్ట్‌గా సినిమాలతో పాటు బుల్లితెరపై తనదైన ముద్ర వేసింది. కన్నడ సీరియల్ బ్రహ్మగంతులో విలన్ పాత్రలో మెరిసిన శోభిత.. నీనిదలే అనే సీరియల్‌లో కూడా నటించింది. అంతేకాకుండా ఇతర భాషా సీరియల్స్‌లో కూడా కనిపించింది. బుల్లితెరతో పాటు అటెంప్ట్ టు మర్డర్, జాక్‌పాట్ సినిమాల్లోనూ నటించింది.

## ఏటూరునాగారంలో భారీ ఎన్‌కౌంటర్

**మొదటి పేజీ తరువాయి...**

మావోయిస్టులు ఎదురు పడటంతో ఎదురు కాల్పులు మొదలయ్యాయి, కాల్పుల అనంతరం పోలీసులు ఘటనా స్థలంలో ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. మూడు ఏకే-47,రైఫిల్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దళ కమాండర్ బద్రుతో పాటు మరో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు.బద్రుపై ప్రభుత్వం ప్రకటించిన రూ.20 లక్షల రివార్డు ఉంది. అంతేకాకుండా గుత్తికోయ సామాజిక వర్గానికి చెందిన బద్రు స్వస్థలం ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా చెరమంగి,ఏగోళపు మల్లయ్య అలియాస్ మధుది పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామం. ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ స్వస్థలం బీజాపూర్ జిల్లా ఉసూర్ గ్రామం. అలాగే మిగతా నలుగురు మావోయిస్టు సభ్యులైన ముస్సాకి జమున, జైసింగ్, కిషోర్, కామేష్లు కూడా ఛత్తీస్గడ్ కు చెందినవారే కావడం గమనార్హం. చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించనున్నట్లు సమాచారం

## తీరం దాటిన ఫెంగల్ తుఫాన్..

### 16 గంటల తర్వాత తెరచుకున్న చెన్నై ఎయిర్‌పోర్ట్

**చెన్నై, డిసెంబర్ 1 (ప్రభాత ఉదయం):** బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ తీరం దాటింది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి మధ్య మహాబలిపురం-కారైకాల్ వద్ద తీరం దాటినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది పశ్చిమ-నైరుతి దిశగా కదులుతూ క్రమంగా బలహీన పడుతుందని, దీంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. తమిళనాడు, పుదుచ్చేరిపై తుఫాను విరుచుకుపడింది. భారీ వర్షాలు, వరదలతో ఇరు రాష్ట్రాలు అతలాకుతలమయ్యాయి. తమిళనాడులో కుండపోతగా వర్షాలు కురుస్తుండటంతో చెన్నై సహా పలు జిల్లాల్లో రాకపోకలు స్తంభించాయి. గత 34 గంటల్లో చాలా ప్రాంతాల్లో 20 సెంటీ మీటర్ల నుంచి 27 సెంటీ మీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది. చెన్నై నగరవ్యాప్తంగా 134 ప్రాంతాలు నీట మునిగినట్లు అధికారుల అంచనా వేశారు. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండటం, కుండపోత వర్షాలతో సహాయక చర్యల్లో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. బలమైన గాలులు వల్ల చాలా ప్రాంతాల్లో చెట్లు నేలకూలాయని, వాటిని తొలగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. కరెంటు షాక్‌తో ముగ్గురు మరణించారు. ఇక 14 గంటల తర్వాత చైన్నై విమానాశ్రయం తెరుచుకున్నది. ఎయిర్‌పోర్టులోకి నీరు చేరడంతో శనివారం మధ్యాహ్నం విమానాశ్రయాన్ని అధికారులు మూసివేశారు. పలు విమానాలను రద్దుచేశారు. అయితే ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ఎయిర్‌పోర్టులో తిరిగి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. అయితే విమాన సర్వీసులు మాత్రం ఇంకా అందుబాటులోకి రాలేదు.

**ఏపీలో భారీ వర్షాలు..**

ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లాలో తడ దగ్గర జాతీయ రహదారిపై పెద్దఎత్తున వాన నీరు నిలిచింది. జిల్లాలోని సూళ్లూరుపేట తడ, దొరవారిసత్రం, నాయుడుపేట, పెళ్లకూరు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. సూళ్లూరుపేట, ఏర్పేడు, నారాయణవనం, కేవీబీపురం మండలాల పరిధిలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. తుఫాన్ ప్రభావంతో.. గూడూరు, కోట, వాకాడు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల్లూరు జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. దీంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.

# ప్రజా పాలన విజయోత్సవాలలో బాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

బుద్వేల్, డిసెంబరు1(ప్రభాత ఉదయం): ప్రజా పాలన విజయోత్సవాలలో బాగంగా ఆదివారం రాజేంద్రనగర్ మండల విద్యాశాఖ ఆద్వర్యంలో గణేశ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో , ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రీనవబుల్ ఎనర్జీ సోర్సెస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీస్, ఉర్దు మీడియం లలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాజేం ద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, తహసీల్దార్ బి.రాములు, మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో గణేశనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయ రాలు బి. మాధవిలత. రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయురాలు డాక్టర్ ఎం.సుగుణరెడ్డి, బుద్వేల్, అత్తాపూర్. మైలార్ దేవుపల్లి. ఎన్టీఆర్ నగర్, శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎం. ఝాన్సీ రాణి, శ్రీలత, చంద్రశేఖర్. సత్యనారాయణరాజు, కిషన్ నాయక్, మాణిక్యంరెడ్డి లు పాల్గొనారు.

**బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు వీరే :**
ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతిని నస్రీన్(రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల), ద్వితీయ బహుమతిని పి.గౌతమి( అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల), తృతీయ బహుమతిని కె.సంధ్యారాణి( గణేశనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల)లు గెలుచుకున్నారు. తెలుగు మీడియం విభాగంలో గీతా మాధురి ( బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) ప్రథమ బహుమతి, ఎస్.స్వాతీ(మైలార్దేవుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల) ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఉర్దు మీడియం లో సిద్రా ఫాతిమ (ఎన్టీఆర్ నగర్ ఉర్దు మీడియం) ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు.


నస్రీన్‌కు బహుమతి అందచేస్తున్న రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి



పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మేయర్ శ్రీలత ప్రేమ గౌడ్

## కాంగ్రెస్ పాలన చేపట్టిన ఏడాదిలో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు


**గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని దోచుకోవడానికే ప్రాధాన్యం..**
**ప్రజాపాలన,ప్రజా విజయోత్సవాల కార్యక్రమాల్లో రాష్ట ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

గండిపేట్,డిసెంబర్01(ప్రభాత ఉదయం): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన ఏడాది కాలంలో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా ఈ ఏడాది కాలం పనిచేయడం జరిగిందని వివరించారు.ప్రజాపాలన,ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలంలో హైదర్ షాకోట్ జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థిని,విద్యార్థులకు వ్యాస రచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ఎంఈవోతో పాటు హాజరయ్యారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ...గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో వైఫల్యాలను ఎదుర్కొందన్నారు.కేవలం రాష్ట్రాన్ని దోచుకోవాలనే ఎజెండా తప్ప అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికి వదిలేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ నేతృత్వంలో ప్రభుత్వం కొలువుదీరాక అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసేలా పని చేస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే కాకుండా ప్రజలను సంక్షేమానికి చేరువ చేశారని గుర్తు చేశారు.రానున్న మరో నాలుగేళ్ల పాటు ఇదే తరహా పాలనను కొనసాగిస్తూ ప్రజలకు మరింత చేరువ అవుతామని తెలిపారు.పోటీలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో బీజేఎంసీ మేయర్ లతా ప్రేమ్ గౌడ్,డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి,గండిపేట్ మండలంలోని పలు ప్రాంతాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు అందచేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేసిన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్

బుద్వేల్, డిసెంబరు1(ప్రణాత ఉదయం): ప్రజా పాలన విజయోత్సవాలలో బాగంగా రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ ఆద్వర్యంలో ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాజేం ద్రనగర్ ఎమ్మెల్యే టిప్రకాశ్ గౌడ్, అత్తాపూర్ కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్ లు పాల్గొని 17 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు ఈ సందర్బంగా ఎమ్మెల్యే టిప్రకాశ్ గౌడ్ మాట్లాడుతు, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి దివ్యాంగులకు తన పూర్తి సహయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. ప్రజాపాలకు సంవత్సరం కావస్తున్న సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ ను ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అభినందించారు. కార్యక్రమంలో డీపీఓ యాదగిరి, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ ఉపేందర్. లక్ష్మణ్, రేణుక, రాజేంద్రనగర్ సర్కిల్ దివ్యాంగుల సంఘం అధ్యక్షులు మహబూబ్, సిద్దప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగు చెరువు మహేశ్, సరికొండ వెంకటేశ్, సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్, బొక్క ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్‌పై ఎస్పీ కి ఫిర్యాదు చేస్తున్న బిజెపి నాయకులు

## పోలీస్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి

**జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి**

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 1(ప్రభాత ఉదయం) హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన పోలీస్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ నాయకులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నదీఅగ్రహారం రోడ్డులో గల శ్రీ అడవి ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయుస్వామి మాలధారణ వేసిన స్వాములు గత మూడు రోజుల నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నబంబర్ 30న గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ పోలీస్ కానిస్టేబుల్ నిజాంపాషా అక్కడికి చేరుకొని ఆలయం వద్ద మైక్ బంద్ చేయాలని, భక్తులను, ఆంజనేయస్వామి మాలధారణ చేసిన భక్తులను ఉద్వేగానికి గురి చేస్తూ మైక్ లను, భజనలు బంద్ చేయాలంటూ ఆదేశాలు జారీ చేశాడని, హిందూ మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడంతో భక్తులు అవేశానికి లోనయ్యారని వెల్లడించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించిన పోలీస్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బాల మల్లేష్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన సీపీఐ నాయకులు

## ఎన్.బాలమల్లేశ్ మరణం బాధాకరం

బుద్వేల్, డిసెంబరు1(ప్రభాత ఉదయం): సీపీఐ రాష్ట్ర సహయ కార్యదర్శి ఎన్. బాలమల్లేశ్ మృతి సీపీఐ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్గారావు, సయ్యద్ అప్సర్, వనం పల్లి జైపాల్ రెడ్డి లు అన్నారు. బాల మల్లేశ్ శనివారం గుండెపోటు తో మరణించడంతో ఆయన మృతి కి సీపీఐ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం బుద్వేల్ లో గల రం గారెడ్డి జిల్లా సీపీఐ కార్యాలయం (ఏఆర్ దేవరాజ్ భవన్)లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి సంతాపం తెలియజేశారు. బాల మల్లేశ్ చురుకైన నాయకుడని కొనియాడారు. కార్యక్రమం లో నాయకులు ఎంఎ రియాజ్, ఎన్.మల్లేశ్, విజయానంద్ గౌడ్, టి.ఆనంద్, ఆనంద్ గౌడ్, ఎస్.సత్యం, శంకరయ్య, బాబురావు, ఎరాజు, సాయిలు, నర్సింహ్మా. శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

**చాలా బాధాకరం: పి.శ్రీనివాసులు నాయుడు**
సీపీఐ నాయకులు పోటు ప్రసాద్, ఎన్.బాలమల్లేశ్ ల మరణం బాధాకరమని సీపీఐ మాజీ నాయకులు పి.శ్రీనివాసులు నాయుడు అన్నారు. పార్టీకి ఎనలేని సేవలందించిన వీరిని ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారన్నారు.


రంగారెడ్డి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకున్న నేహా కు బహుమతి అందచేస్తున్న విద్యాశాఖ అధికారులు

## రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ నేహాకు జిల్లా స్థాయిలో ప్రదమ బహుమతి

బుద్వేల్, డిసెంబరు1(ప్రబాత ఉదయం): నవంబరు 29,30వ తేదీలలో శంషాబాద్ లో జరిగిన రంగారెడ్డి జిల్లా సైన్స్ ఫెయిర్ లో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు ప్రథమ బహుమతి లభించింది. డిజాస్టర్ మేనేజ్మెంట్ థీమ్ లో టెంపరేచర్ అండ్ హుమిడిటీ డిస్ ప్లే రోబోట్ అనే ప్రదర్శనను నిర్వహించిన నేహ అనే విద్యార్థి కి ప్రదమ బహుమతి లభించింది. తమ పాఠశాలకు జిల్లా స్థాయిలో ప్రదమ బహుమతి రావడం పట్ల పాఠశాల ప్రధానోపాద్యాయ రాలు డాక్టర్ ఎం సుగుణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినికి మార్గదర్శనం చేసిన ఉపాద్యాయులు ఎం.శ్రీనివాస్ తో పాటు నేహ ను ఆమె అభినందించారు.

## విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్న మద్యాహ్న భోజన పథకం

బుద్వేల్, డిసెంబరు 1 (ప్రభాత ఉదయం): తెలంగాణ వ్యాప్తంగా మద్యాహ్న భోజనంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురౌతున్నారని, విద్యార్థుల పాలిట మద్యాహ్న భోజనం శాపంగా మారిందని టీఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీ నివాస్ అన్నారు. టీఎస్ఎస్ఓ విద్యార్థి సం ఘం ఆధ్వర్యంలో ఆదివారం అత్తాపూర్ లో ఉన్నటువంటి బీసీ బాలుర వసతి గృహం (జూనియర్ కళాశాల) ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ కు నాణ్యమైన అహారం అందడం లేదని లక్ష్మీనివాస్ కు తెలిపారు. హనల్లలో బోజనం నాణ్యతగా ఉండే విదం గా సంబందిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా లక్ష్మీ నివాస్ డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల టీఎస్ఎస్ఓ అధ్యక్షుడు సంతోష్, వంశీక్రిష్ణ, సాయికిరణ్ గౌడ్, శ్రీకాంత్, శివ ప్రసాద్ నాయుడు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.


మధ్యాన భోజనాన్ని పరిశీలిస్తున్న లక్ష్మీ నివాస్


బాబుల్ రెడ్డి నగర్ పోచమ్మ ఆలయంలో అన్నదానం

## పోచమ్మ దేవాలయం ఆవరణలో అన్నదానం

బుద్వేల్, డిసెంబరు1(ప్రభాత ఉదయం): కార్తీక మాసం చివరి ఆదివారం అమవాస్య సందర్భం గా బాబుల్ రెడ్డినగర్లోని శ్రీ వీరభద్ర స్వామీ దేవాలయం ఆవరణలో స్వామీ వారికి భక్తి శ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. శ్రీ పోచమ్మ దేవాలయం ఆవరణలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్. పోతురాజు మల్లేశ్ గురుస్వామి, శేఖర్, మల్లేశ్, జగన్, రాజ్కుమార్, ప్రవీణ్, నన్ని, ఆనంద్, మూర్తి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


అన్న దానం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

# మాలల సింహ గర్జనకు తరలి వెళ్లిన నాయకులు


పేరెడ్ గ్రౌండ్‌కు తరలి వెళ్తున్న మాల సోదరులు



పేరెడ్ గ్రౌండ్ లో....

బుద్వేల్, డిసెంబరు1(ప్రభాత ఉదయం): పేరెడ్ గ్రౌండ్స్ లో ఆదివారం జరిగిన మాలల సింహ గర్జన బహిరంగ సభకు రాజేంద్రనగర్ సర్కిల్ నుంచి మాలలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహాం ఆవరణ నుంచి మాల సంఘాల నాయకులు ర్యాలీగా పేరెడ్ గ్రౌండ్స్ కు వెళ్లారు. అంతకు ముందు వారు రాజేంద్రనగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్ర హానికి పూల మాలలు వేసి మాలల ఐక్యత వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు. పేరెడ్ గ్రౌండ్స్ కు వెళ్లిన వారిలో మాల సంఘాల నాయకులు గొడుగు సంజీవ, పచ్చ శ్రీనివాసులు. పచ్చ నర్సిం గ్ రావు. పంబాల రాజు, మంత్రి చంద్రశేఖర్, రాములు, పెంటయ్య, రాజు, గణేశ్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగ్ ప్రశాంత్

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ

### మార్కెట్ యాడ్ చైర్మన్ పల్లే పాగు ప్రశాంత్

కొత్తకోట, డిసెంబర్ 1(ప్రభాత ఉదయం) రైతు విజయోత్సవ సభ ద్వారా ప్రజాతంత్ర, లౌకిక, వామపక్ష శక్తులకు రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తిరుగులేని శక్తిగా కాంగ్రెస్ పార్టీ ఉందని సభను సక్సెస్ చేసిన రైతులకు,మహిళలకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని మదనపురం మార్కెట్ యాడ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ మాట్లాడుతూ పాలమూరు జిల్లా పై ప్రేమతో సీఎం తొలి సభను ఇక్కడ ఏర్పాటు చేశారని అందుకు కృతజ్ఞతగా లక్షలాదిమందిరైతులు, మహిళలు, నాయకులు, సభకు హాజరై విజయవంతం చేశారని చెప్పారు. వారం రోజులపాటు జిల్లాలోనే ఉండి, ఎమ్మెల్యేలను, నేతలను సమన్వయం చేసుకొని, అన్నీ తానై వ్యవహరించినా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి,మండల అధ్యక్షుడు నాగారపు బీచుపల్లి, కో ఆప్షన్ సభ్యులు జేయం.మిషేఖ్, నాయకులు మోహన్ రెడ్డి, సంద వెంకటేష్, మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షులు అజాజ్ అల్లి,టౌన్ యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి,చాంద్ పాషా,సలీమ్, మైన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు సిపిఐ నాయకుల అకాల మరణం పార్టీకి తీరనిలోటు

### మాజీ సీపీఐ రాష్ట్ర కార్యవర్గదర్శి సభ్యులు పి. శ్రీనివాసులు నాయుడు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 1(ప్రభాత ఉదయం) అరే, ఏమైంది వీళ్లకు ? నిన్న గాక మొన్న నిక్షేపంగా వున్న పోటు ప్రసాద్ ఖమ్మంలో తెల్లవారక ముందే స్పీడ్గా వాకింగ్ చేస్తూప్రాణాలు కోల్పోవడం , చురుగ్గా అందరి ముందూ కనబడుతున్న బాలమల్లేష్ యాప్రాల్ ఇంట్లో ఒక్కసారిగా గుండె పోటుతో మృతి చెందటం ఉద్యమ నాయకులు వీరు ఒక్కసారిగా అందరినీ బాధలోకి, సంతాపం లోకి నెట్టేయటం విచారకరమని మాజీ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ దర్శి సభ్యులు పి. శ్రీనివాసులు నాయుడు ఓ ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.



ఒకరి అర్ధాంతర నిష్క్రమణ నుంచి తేరుకొక ముందే, జరగాల్సిన సంతాప కార్యక్రమాలు పూర్తి కాక ముందే మరొకరా ? అటు స్వంత జిల్లాలో ప్రసాదు పై కీలక బాధ్యతలు మోపి , ఇటు రాష్ట్ర పార్టీ ముఖ్య వ్యవహారాల్లో చురుకైనా నాయకుడు పనిచేసే బాలమల్లేష్ లు అర్ధంతరంగా ఇద్దరూ ఇలా మృతి చెందటం చాలా బాధాకరమన్నారు. నాకూ ఇద్దరితోనూ విద్యార్థి ఉద్యమ నాటి నుంచే అనుబంధాలు ముడి వేసుకున్నాయి. నేను రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యదర్శిగా, బాలమల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఇద్దరం కలసి పనిచేశాము. రావి నారాయణ రెడ్డి నగర్, డెంటల్ కాలేజీ భూములను పోరాడి సాధించాము. పెద్ద సంఖ్యలో పేదవారికి మేలు జరిగింది. వీరు ఇరువురూ భవిష్యత్తులో ఇంకా ఎన్నో సాధించ గలరనుకున్నాను. రెండు కుటుంబాలను శోకసంద్రంలో మిగిల్చారు. వారికి నా ప్రఘాఢమైన సంతాపం, సానుభూతి తెలియ చేస్తున్నాను. కామ్రేడ్ పోటు ప్రసాద్, కామ్రేడ్ బాలమల్లేష్ లకు జోహార్లు. కామ్రేడ్ దేవరాజు కుటుంభ సభ్యులందరికి, ముఖ్యంగా షాక్ లో వున్న వందనకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



ప్రజా పాలన సంబరాల్లో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి

## శంషాబాద్‌లో ప్రజా పాలన, ప్రజా విద్య ఉత్సవాలు

### పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ సుష్మా మహేందర్ రెడ్డి

శంషాబాద్,డిసెంబర్01(ప్రభాత ఉదయం) విద్యార్థులు రెండు తరాల మధ్య వారధులుగా వ్యవహరిస్తారని,ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సమాజంలోని అంశాలను గ్రహించి వాటిని అర్థం చేసుకోని ఆ అంశాల్లో ఉన్న మంచిని వెలికితీసి రేపటి భవిష్యత్తు కోసం అమలు చేయాలని శంషాబాద్ పట్టణ మున్సిపల్ చైర్మెన్ సుష్మా మహేందర్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సూచన మేరకు రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆదివారం శంషాబాద్ మండలంలో ప్రజా పాలన,ప్రజా విద్య ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుంచి 6 వ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు సమీకృత పాఠశాల సముదాయాలు, సమాన సమాజ స్థాపన అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ...విద్యార్థులలో మెరుగైన అవగాహన కోసం పాఠశాలల సముదాయాల కార్యకలాపాలు,ఇంటరాక్టివ్, ఆసక్తికరంగా ఉండే విధంగా రూపొందించాలని అన్నారు.తద్వారా విద్యార్థులు వారు నేర్చుకునే అంశాల ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారని సూచించారు.సమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రధానమని కొనియాడారు.అనంతరం విద్యార్థులకు అందజేసిన మధ్యాన భోజనం రుచి చూసి,ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కిష్టారెడ్డి,శంషాబాద్ మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు బాల్ రెడ్డి,భాస్కర్,బాల్ రాజ్,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకం వంటకాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి



పోటీలలో ప్రతిభ చారిన విద్యార్థులతో ప్రజా ప్రతినిధులు, అధికారులు

## ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు

కొత్తకోట, డిసెంబర్ 1(నమస్తే ఉదయం) కొత్తకోట మండలం లోప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆదివారం మండల విద్యాధికారి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎం ఆర్ సి కొత్త కోట లో తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలో చేప్పటిన కార్యక్రమాలపై ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు అనే అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను ప్రభుత్య ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు. ఈ వ్యాసరచన కార్యక్రమంలో ప్రథమ ద్వితీయ , తృతీయ స్థానాలు పొందిన విద్యార్థుల వివరాలు.

**ఇంగ్లీష్ మీడియం**

1) ఎన్ వైష్ణవి ప్రథమ స్థానం
2) ఎం జాహ్నవి ద్వితీయ స్థానం

**తెలుగు మీడియం**

1) బి మమత ప్రథమ స్థానం
ద్వితీయ స్థానం
జె సంగీత తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు.

ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ముఖ్యఅతిథిలు గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ చైర్మన్ పి చంద్రశేఖర్ రెడ్డి (గొల్లబాబు ), వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పి ప్రశాంత్, రైతు సంఘం నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి. కొత్త కోట పురపాలక కో ఆప్షన్ సభ్యులు జె. యం. మీషేక్,ప్రభుత్య పాఠశాల ఉపాధ్యాయులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పికృష్ణ రెడ్డి, చీర్ల ( జెసిబి ) రాములు, మోహన్ రెడ్డి, అంజాద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టుల పేరుతో ప్రజల సొమ్మును లూటీ చేసిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం

### టీపీసీసీ గద్వాల అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధరూర్ రవి



గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 1(ప్రభాత ఉదయం) గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమాత్రం లేదని టిపిసిసి గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత కాంగ్రెస్ ప్రభుత్వం లోని దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టిందని, నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంతో పాటు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలతో రైతు ప్రతి ఎకరంలో పంట పండించాలని లక్ష్యంతో ప్రాజెక్ట్ లకు రూపకల్పన చేసిందని అన్నారు. అక్కడక్కడ 10 -20 శాతం పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేశామని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొని, వేల కోట్ల రూపాయలను తమ పార్టీ మంత్రి, ఎమ్మెల్యేలను ధనవంతులుగా చేయడానికి మాత్రమే నిధులను మంజూరు చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు గద్వాల్ నియోజకవర్గంలోని నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన గుడ్డెందొడ్డి, ర్యాలంపాడు, నాగర్ దొడ్డి రిజర్వాయర్ లకు పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేయలేదని, రైతులకు నీరు ఇచ్చిన పాపాన్న పోలేదాని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అసంపూర్తి పనుల పేరుతో అక్రమంగా దోచుకున్న మంత్రులను ఎమ్మెల్యేలను ప్రశ్నించే తత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులలో లేక ఉమ్మడి మహబూబ్ నగర్ లో జరిగిన రైతు పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవగాహన లేకుండా విమర్శలు చేయడం మానుకోవాలని అన్నారు., సిఎం రేవంత్ రెడ్డి ఎక్కడ కూడా రైతులను గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసినట్లు ప్రసంగించలేదని తమ ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పై బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేయడం మొదలుపెట్టాలని ధరూర్ రవి అన్నారు..ఎలాంటి నిధులు జిల్లా అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కేటాయించలేదని మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులారా, బీఆర్ఎస్ పార్టీ తరపునుండి గెలిచినటువంటి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గద్వాల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరినటువంటి ఆయనపై ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేయని అభివృద్ధి ఏ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తావని అడగడానికి మీకు చేతకాదా అని ప్రశ్నించారు. గెలిచిందొక పార్టీ చెప్పేది ఒక పార్టీ అంతా ఒకటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత తీసుకొచ్చే విధంగా బిఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విమర్శలు చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నందిగామ డిసెంబరు1 (ప్రభాత ఉదయం) కాలం చాల విలువైందని, కృషి, పట్టుదల ,సాధించాలనే తపన, ఆత్మవిశ్వాసం ఉంటే విజయాలు మన సొంతమవుతాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విద్యార్థులకు సూచించారు. . ఆదివారం నందిగామ మండల కేంద్రంలోఉన్నా జెడ్పీ హైస్కూల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశాయని, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ప్రాధాన్యత ఇచ్చి కార్పొరేట్ స్థాయిలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు దైవభక్తి ,దేశభక్తిని అలవర్చుకో వడంతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కష్టమని కాకుండా ఇష్టంతో చదివి సమాజ వికాసంలో గురు పుంగవుల పాత్ర కీలకమైనదని, తనకు విద్యాబుద్ధులు నేర్పి ఇంతటి వాడిని చేసిన ఈపాఠశాలకు ఆజన్మాంతం రుణపడి ఉంటామన్నారు. అంతకుముందు పాఠశాలలో ఉన్న సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ వేడుకల్లో తాసిల్దారు రాజేష్, ఎండిఓ సుమతి,ఎంఈఓ శ్రీనివాస్ , ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ,కాంగ్రెస్ సీనియర్ నేత జిల్లెల్ల రామ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్లుచింతలపల్లి నర్సింలు , మల్లేష్ ,నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి ,కావలి కృష్ణ, పురుషోత్తం రెడ్డి, అడ్వకేట్ అంజి, నర్సింగ్ బి కృష్ణ యాదవ్, నవపేట్ రవీందర్ గౌడ్ , జంగయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, యువసత్త లక్షమన్,కుందారం వెంకటరెడ్డి, ఎండి గన్నీ, దాసరి వెంకటేష, మంకాల శ్రీశైలం,గ్రామ కమిటీ అధ్యక్షుడు,పిట్టల రాములు, టైలర్ కృష్ణ,కేశమోని ఆంజనేయులు,బి.లింగంగౌడ్, జంగారి రాములు, ఉపాధ్యాయులు సాగర్, నర్సింలు, తదితరులున్నారు.

## ఉచిత వైద్య వైద్య శిబిరాలు ఏర్పాటు అభినందనీయం

### మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్, జడ్పి మాజీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేందర్ రెడ్డి

కూకట్‌పల్లి, డిసెంబర్1(ప్రభాత ఉదయం)ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ పెట్టాలని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రె కాంగ్రెస్ ఇంచార్జి, జడ్పీ మాజీ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ దగ్గర తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి కూకట్పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుత తరుణంలో ఎవరికి వారు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు రోగాల నిర్ధారణకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించిన తెలంగాణ గౌడ సంఘం ప్రతినిధులు రాజేష్ గౌడ్ ను అభినందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ దోమలగూడ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి సహకార అందించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ మణిశంకర్ (క్రిటికల్ కేర్ కన్సల్టెంట్), డాక్టర్ సౌరబ్ చిల్లూరు (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ రాజారెడ్డి (ఇంటర్నల్ మెడిసిన్), డాక్టర్ జాహ్నవి(డైటీషన్), డాక్టర్ శ్రీనివాస్ (మాస్టర్ ఇన్ ఫిజియోథెరపీ-స్పోర్ట్స్ మెడిసిన్), డాక్టర్ అభిజీయాల్(కడియా లిస్ట్) బి, పీ, ఈసీజీ, షుగర్, కంటి, ఒబేసిటీ, గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్థో,



వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మాజీ జెడ్పి చైర్మన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి

డైటీషియన్, న్యూరో, స్కిలిటన్, మజిల్, అసెస్మెంట్ తదితర పరీక్షలను ఉచితంగా చేశారు. కాంగ్రెస్ నాయకులు సంజీవ రావు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, కూన సత్యం గౌడ్, నజిరుద్దీన్, శ్రీధర్ ఆచారి, గిరి నాయుడు, అక్బర్, మణి గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, గౌడ సంఘం నాయకులు పి కిషోర్ గౌడ్, విజయకుమార్ గౌడ్, ప్రేమ్ కుమార్, గౌడ్, జి వినోద్ కుమార్ గౌడ్, శివరాం గౌడ్, రాజశేఖర్ గౌడ్, ఎస్ వెంకట్ గౌడ్, నితీష్ గౌడ్, మణికంఠ గౌడ్, పి సాగర్ గౌడ్, భీమా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**అయ్యప్ప పూజల్లో పాల్గొన్న సునీత రెడ్డి...**

అలాగే ఆర్ సి పురంలోని శ్రీ కన్ వెన్షన్ లో జరిగిన అయ్యప్ప స్వామీ మహా పడిపూజలో పాల్గొన్నారు. ఈ కార్యాక్రమంలో గురుస్వాములు ప్రశాంత్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి పడిపూజల్లో పాల్గొన్న సునీతా మహేందర్ రెడ్డి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.